


నవతెలంగాణ

కరీంనగర్

సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com



జోరుగా రాజకీయ వలసలు

- మండల, గ్రామ స్థాయి నాయకులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫోకస్
- కుల సంఘాల నాయకులతో రహస్య సమావేశాలు
- నేతల కదలికలపై కన్ను..

5లో...



కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను మ్యానిఫెస్టోలో పెట్టాలి

- లాభాల వాటా భిక్ష కాదు.. కార్మికుల హక్కు
- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు
- గోదావరిఖనిలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

6లో...

బీఆర్ఎస్‌కు మరో షాక్... కాంగ్రెస్‌లో చేరిన జమ్మికుంట ఎంపీపీ

8లో...





ఆలస్యంగా.. ధాన్యం కొనుగోళ్లు

- పెద్దపల్లి జిల్లాలో 301కేంద్రాలకు 43ప్రారంభం
- 24వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- నాణ్యత పేరుతో కాంటా పెట్టేందుకు వెనకాముందు
- నాణ్యత ప్రమాణాలు మేరకు ధాన్యం తెస్తేనే కొనుగోలు చేస్తాం
- జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎం.శ్రీకాంత్

నవతెలంగాణ - పెద్దపల్లి

వర్షాకాలం వరి పంటకు సంబంధించి దాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్య జరుగుతోంది. 20రోజుల కిందటే కోతకు రాగా కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని తేమ పేరుతో కాంటా వేయడంలేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఆలస్యంగా కేంద్రాల ఏర్పాటు

పెద్దపల్లి జిల్లాలో 20రోజుల కిందటే వరి కొతలు మొదలు పెట్టారు. అయితే ఎన్నికల హడావిడి వలన జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో కొంత ఆలస్యం చేశారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి పెద్దపెల్లి జిల్లాలో మొత్తం 301కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో ఐకెపి 57, పిఎసిఎస్ 228, డీసీఎంహెచ్ 20, మొత్తం 35 కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. ఇప్పటివరకు వాటిలో కేవలం 43కేంద్రాలు మాత్రమే ప్రారంభించారు. పిఎసిఎస్ 1, ఐకెపి 28 డీసీఎంఎస్ 6 కేంద్రాలు ప్రారంభించారు.

24వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ఈ సీజన్‌కు సంబంధించి నాలుగు లక్షల 90వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. వాటిలో రైతుల అవసరాలు, మిల్లుల అవసరాలు పోను మిగతా నాలుగు లక్షల 31వేల మెట్రిక్ టన్నుల ధాన్యంకొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కేవలం 43కేంద్రాలు ప్రారంభించగా వాటిలో 24 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేశారు. కేవలం సుల్తానాబాద్ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన పిఎసిఎస్ కేంద్రంలో ముగ్గురు రైతుల నుండి ధాన్యం కొన్నారు.

అందుబాటులో గన్నీ సంచులు

వర్షాకాలం కొనుగోలు సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం మిగతా 2లో...

తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన కేసీఆర్

- సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక కో కన్వీనర్ వేణు



సమావేశంలో మాట్లాడుతున్న వేణు

నవతెలంగాణ - సిరిసిల్ల

తెలంగాణ ఉద్యమ కారులను సీఎం కెసిఆర్ పూర్తిగా విస్మరించారని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక కోకన్వీనర్ బుస్సా వేణు అన్నారు. సీఎం కేసీఆర్ ఉద్యమకారుల స్థితిగతుల విస్మరించడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ బహిరంగ లేక రాశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో బుస్సా వేణు మాట్లాడుతూ టిఆర్ఎస్ ఏర్పాటునుండి తెలంగాణ రాష్ట్ర సాదన ఉద్యమంలో కలిసి నడిచిన ఉద్యమకారుల పరిస్థితి ప్రస్తుతం దయానియంగా ఉందని అన్నారు. ఉద్యమకారులను విస్మరించడంపై ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ఎజెండాలో ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఎజెండాలో పెట్టాలని డిమాండ్ చేశారు. సానుకూలమైన ప్రకట రానిపక్షంలో ఉద్యమకారుల పక్షాన పోరాట కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. త్వరలోనే సమావేశం కానున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కుసుమ విష్ణుప్రసాద్, గుంటుక మహేష్, గోనె ఎల్లప్ప, రామకృష్ణ, అనిల్ పాల్గొన్నారు.



రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్
- కరపత్రాల ఆవిష్కరణ

8లో...

అలరించిన జాతీయస్థాయి కవి సమ్మేళనం

8లో...



నవతెలంగాణ

కరీంనగర్

సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

మరో అవకాశం ఇవ్వండి

రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు



నవతెలంగాణ-గోదావరిఖని:

రాజకీయంగా అనుభవం ఉన్న తనకు మరో అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ ప్రజలను కోరారు. ఆదివారం ఆయన అంతర్గాం మండలంలో తన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటర్స్ అసోసియేషన్ నుంచి సుమారు 100మంది సోమారపు సత్యనారాయణకు మద్దతుగా నిలువగా,వారికి సోమారపు సత్యనా రాయణ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తన హయాంలో అంతర్గాం గ్రామ పంచాయతీగా, మండల కేంద్రంగా ఏర్పాటు చేశానన్నారు.స్పిన్నింగ్ మిల్ మూతపడడం వల్ల రోడ్డున పడ్డ వారందరికీ కూడా 10 గుంటల భూమి తప్పకుండా తాను గెలిచాక ఇప్పిస్తానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమారపు అరుణ్ లావణ్య, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాడ నారాయణరెడ్డి, బోడకుంట సుభాష్, ధరణి సంజీవ్, నిరోషా, లక్ష్మీ,రాజశేఖర్, శ్రీకాంత్ చంద్రయ్య, భూమేష్, తదితరులున్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



నవతెలంగాణ-గోదావరిఖని:

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తానని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రామగుండం ప్రజలను కోరారు. 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ ఆధ్వర్యంలో 5ఇంక్లైన్‌లోని పలు చర్చిల్లో ఆదివారం జరిగిన అరాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... రామగుండం అభివృద్ధి కోసం అనేక సార్లు పోరాటం చేసానని అన్నారు. ప్రజా హితం కోరుకునే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. 25సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేస్తున్నానని అన్నారు. ఈ సారి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కొత్తపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ - కొత్తపల్లి



కొత్తపల్లి పట్టణంలో మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం ప్రారంభించారు. బీఆర్ఎస్ హామీల కరపత్రాలు పంపిణీ చేసూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

ఆలస్యంగా..ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

నిలువ చేసేందుకు కోటి గన్ని సంచులు అవసరమని అధికారులు ప్రతిపాదన పంపారు. ఇప్పటివరకు కేవలం 45 లక్షల గన్ని సంచులు మాత్రమే అందుబాటులో ఉంచారు. ఇంకా 51 లక్షల గన్ని సంచులు కావాల్సి ఉంది. జిల్లాలో 150మిల్లులకు అలర్ట్మెంటు చేశారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన సంచులను ఇంకా మిల్లులకు తరలించలేదు.

తేమ పేరుతో కొర్రీలు

కేంద్ర ప్రభుత్వం గత ఏడాది నుండి కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యానికి వరి ఏ రకానికి రూ.2023, సాధరన రకానికి రూ.2013ధర మద్దతు ప్రకటించింది. నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం ఉంటేనే మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నారు. తేమ పేరుతో, తాలు పేరుతో ధాన్యం కొనకుండా ఆలస్యం చేస్తున్నారు. ధాన్యంలో 17శాతం లోపు తేమ ఉంటేనే ధాన్యం కొంటున్నారు. తేమ శాతం వచ్చేవరకు కొనుగోలు చేయడం లేదు. తేమ పేరుతో కొర్రీలు పెట్టడం వల్ల దానం కొనుగోలు ఆలస్యం అవుతున్నాయి. దీనివల్ల రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు ధాన్యం కేంద్రాల వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం ఉంటేనే కొనుగోలు చేస్తాం : జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ఎం శ్రీకాంత్

పెద్దపల్లి జిల్లాలో కేంద్రాలు ఏర్పాటు చేశాం. ధాన్యం కొనుగోలు ప్రారంభించాం. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల మేరకు కేంద్రాలకు తీసుకురావాలి. అటువంటి ధాన్యానికే మద్దతు ధర లభిస్తుంది. నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యం తీసుకొస్తేనే కొనుగోలు చేస్తాం. అటువంటి ధాన్యానికి మిల్లర్ల నుండి ఎటువంటి కోతలు లేకుండా సిట్టింగ్ చేపిస్తాం.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలో రావాల్సిందే

రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ - సిరిసిల్ల

తల్లిదండ్రులు కన్న బిడ్డలను జాగ్రత్తగా సాకినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్రాన్ని తన కన్న బిడ్డల వలే సాకుతున్నారని, ఆ రీతిలోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలంటే.. మూడవసారి బీఆర్ఎస్ పార్టీనే కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ భోజన పల్లి వినోద్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం సిరిసిల్లలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల సమావేశంలో వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో దగాపడ్డ తెలంగాణ ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను రూపొందించి పక్కాగా అభివృద్ధి బాటలో సీఎం కేసీఆర్ నడిపిస్తున్నారని, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. పసి పిల్లలను సాకి పెద్ద జెసి తన విధంగానే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కూడా సీఎం కేసీఆర్ ఆ విధంగానే ముందుకు నడిపిస్తున్నారని వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవని వినోద్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబాయమ్మ, కార్యదర్శి మంజుల, బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు



నవతెలంగాణ - రుద్రంగి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రుద్రంగి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు చేశారు. ఆరోగ్య సలహాలు ఇచ్చి, అవసరమైన వారికి మందులు అందించారు. ఈ సందర్భంగా రుద్రంగి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంచె రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని, శారీరక శ్రమ కల్గించే పనులు, వ్యాయామం చేయాలన్నారు. ఈ నెల మొత్తం వివిధ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి కోమిరే శంకర్, మాజీ అధ్యక్షులు అంబటి శంకర్, మంచే రాజేశం, కర్ణవత్తుల దేవేందర్‌రావు, గొడికర్ హీరోజి, బోయిని గంగాధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టీపీకి జిల్లా అధ్యక్షుడి రాజీనామా



నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్న చొక్కాల రాము ఆదివారం పార్టీకి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాము రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమంలో కీలకపాత్ర పోషించి జైలుకు వెళ్లాడు. తర్వాత వైయస్సార్ తెలంగాణ పార్టీని షర్మిల తెలంగాణలో ఏర్పాటు చేయగా ఆయన ఆ పార్టీలో చేరారు. అంతకుముందు ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశాడు. జిల్లాలోని మంత్రి కేటీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడినై బీఆర్ఎస్ పార్టీలో మంత్రి కేటీఆర్ సమక్ష సోమవారం చేరుతున్నట్లు రాము ప్రకటించారు.

ఉద్యమ ద్రోహి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్

నవతెలంగాణ - జమ్మికుంట

ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ హుజురాబాద్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఉద్యమ ద్రోహి అని జమ్మికుంట జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. తాను ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దగ్గర కోటి రూపాయలు తీసుకున్నట్లుగా కౌశిక్‌రెడ్డి ఆరోపణ చేశాడని, నిరూపిస్తే నియోజకవర్గంలోని ఏ దేవాలయంలోనైనా ప్రమాణం చేస్తానని అన్నారు. ఆదివారం మండలంలోని వావిలాల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం వరకు తను సవాల్‌ను స్వీకరించి రావాలన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

'ఎంపీపీ, జెడ్పీటీసీ పార్టీ మారడం ద్రోహమే'

నవతెలంగాణ - జమ్మికుంట



జమ్మికుంట జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, ఎంపీపీ దొడ్డే మమతా బీఆర్ఎస్ పార్టీని వీడి వేరే పార్టీకి మారడం ముమ్మాటికి ద్రోహమే అని మాచినపల్లి మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇన్నాళ్లు మంచివాడైన కౌశిక్‌రెడ్డి ఎలక్షన్ల సమయంలోనే మంచివాడు కాలేకపోయాడా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలోనే వేరే పార్టీలు గుర్తొచ్చాయా అన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ - రామడుగు

స్థానికుడైన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను మరోసారి గెలిపించుకుందామని మండలం లోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రచారం చేశారు. పార్టీ అధ్యక్షుడు గంట్ల జితెందర్‌రెడ్డి, కొక్కెరకుంట సింగిల్విండో చైర్మెన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, మార్కొండ కిష్టారెడ్డి, ఎడవెల్లి నరెందర్‌రెడ్డి, వంచ మహెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మన్నెంపల్లి యూత్ నాయకులు

నవతెలంగాణ - తిమ్మాపూర్



బీఆర్ఎస్ పార్టీలో మన్నెంపల్లి గ్రామానికి చెందిన యూత్ నాయకులు పెద్ద ఎత్తున చేరారు. వారికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామక్రిష్ణరావు కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పొన్నం అనీల్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ఇక్కుర్తి అనిత

నవతెలంగాణ - గన్నేరువరం

కాంగ్రెస్ గన్నేరువరం గ్రామ శాఖ అధ్యక్షురాలుగా ఇక్కుర్తి అనిత నియమితులయ్యారు. నియామక పత్రాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, సాంబయ్యపల్లె సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల శ్రీదర్‌రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
నవ్యత తెలుగు దినపత్రిక
రాజన్న సిరిసిల్ల
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్

అదనపు ఎస్పీ చంద్రయ్య


కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న అదనపు ఎస్పీ చంద్రయ్య

నవతెలంగాణ - సిరిసిల్ల
శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్టు అదనపు ఎస్పీ చంద్రయ్య తెలిపారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి సిరిసిల్ల పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి సుభాష్ నగర్, నెహ్రూ నగర్, కొత్త బస్టాండ్, గాంధీ నగర్,గోపాల్ నగర్ చౌరస్తా, శివ నగర్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు బిఎస్ఎఫ్ బలగాలు మరియు జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లాలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించనున్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల నందు సాయుధ బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని అదనపు ఎస్పీ తెలిపారు. ఫ్లాగ్ మార్చ్‌లో టౌన్ సీఐ ఉపేందర్, ఎస్ఐలు ప్రేమానందం, రాజు, బీఎస్ఎఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని రంగాలలో బీసీల వాటా బీసీలకే దక్కాలి..

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు...


మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి హనుమాన్లు

నవతెలంగాణ - సిరిసిల్ల : విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ, వ్యాపార రంగాలలో బీసీల వాటా బీసీలకే దక్కాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో ఆదివారం బీసీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో రాజకీయ పార్టీలు బీసీ సమస్యల ఊసే ఎత్తకపోవడం శోచనీయమన్నారు. బీసీ సమస్యలపైన అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు మంచి చేసే నాయకులను ఆదరిస్తామని అన్నారు. బీసీ సంక్షేమ సంఘంలో తన పాత్ర మూడు దశాబ్దాలని.. తుది శ్వాస వరకు బీసీ సంక్షేమ సంఘం లోనే పనిచేస్తూ బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తానని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నామని అందులో భాగంగానే పలువురిని బీసీ సంక్షేమ సంఘంలో నియమించినట్టు తెలిపారు. సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షులుగా కోడం రవీందర్, సిరిసిల్ల పట్టణ మీడియా ఇన్‌చార్జిగా కొండా విజయ్‌కుమార్, ఎల్లారెడ్డిపేట పట్టణ ప్రధాన కార్యదర్శిగా దీటి బాలయ్య, ఎల్లారెడ్డిపేట మండల ప్రధాన కార్యదర్శిగా పుల్లయ్యగారి తిరుపతి గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా బుచ్చిలింగు సంతోష్ గౌడ్, సిరిసిల్ల పట్టణ 32వార్డు అధ్యక్షుడిగా సామల తిరుపతిలను నియమించినట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు కంచర్ల రాజు, తడక కమలాకర్, సామల తిరుపతి,పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, కోడం రవీందర్, బుచ్చిలింగు సంతోష్ గౌడ్, కొండా విజయ్ కుమార్, దాసరి సురేష్, చిందం శ్రీధర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఆదరిస్తున్నారు

కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి

నవతెలంగాణ - గంభీరావుపేట :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలంతో పాటు, లింగన్నపేటలో కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. సిరిసిల్లను కేటీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరచారని, రాబోవు కేటీఆర్ గెలిపిస్తే మరింత అభివృద్ధికి జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఆది శ్రీనివాస్ వినూత్న ప్రచారం..



నవతెలంగాణ - వేములవాడ
ప్రజల దీవెన నాకే వేములవాడ హస్తం గెలుపు ఖాయం అంటూ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్గొన్నారు. ఆదివారం వేములవాడ అర్బన్ మండలంలోని నంది విగ్రహం వద్ద ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ఓ హోటల్లో పూరీలు, దోశలు, బజ్జీలు వేసి కష్టమర్లను, నిర్వాహకులను ఓటు అభ్యర్థించారు. అనంతరం మారుపాక గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. మాల సంక్షేమ సంఘం వేములవాడ 2వ వార్డ్ (శాత్రాజుపల్లి) మూలే మునేందర్ అధ్యక్షతన సమావేశమై సంఘ సభ్యులందరం కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ చేతు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే గా గెలిపించుకొనుటకు ఏకగ్రీవ తీర్మానం చేసి సంపూర్ణ మద్దతు తెలిపారు.

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు




నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ పట్టణంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబానికైనా ఇల్లు లేదనే మాట వినబడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మీ పథకం లేదా డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు హామీ ఇచ్చారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో 16, 18వ వార్డు ప్రజలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీ చైర్‌పర్సన్ అరుణ-రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిలతో కలిసి చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్‌పార్టీ అని, ప్రజల శ్రేయస్సు కోరి దేశంలోనే ఎక్కడలేని విధంగా ఆసరా పెన్షన్లు, బీడీ కార్మికుల పెన్షన్లు, గృహలక్ష్మీ, డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అందుకే రాబోయే రోజుల్లో సంక్షేమ ఫలాలు సంక్రమంగా అందాలంటే మళ్లీ ఒకసారి కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని సూచించారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని, అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్న తనను ఒక్కసారి గెలిపిస్తే వేములవాడ పట్టణాన్ని, దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

ఆర్ఎంపీ, పీఎంపీల సేవలు మరువలేనివి

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీల సేవలు మరవలేనివని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. రాజన్న జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లాస్థాయి ఆర్ఎంపీ, పీఎంపీల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ-రాఘవరెడ్డిలతో కలిసి చల్మెడ పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో ఆర్ఎంపీ, పీఎంపీల సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దిలీప్



నవతెలంగాణ - రుద్రంగి : రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ద్యావల దిలీప్ ఎన్ఎస్‌యూఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ నియామక పత్రాన్ని రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ద్యావల దిలీప్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తన నియమకానికి సహకరించిన ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, డీసీసీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వేల్పుల సాయి ప్రసాద్, ఫిషరీస్ జిల్లా చైర్మన్ సిరికొండ రవీందర్, కాంగ్రెస్, నాయకులు బత్తిని శ్రీహర్షగౌడ్, గంధం మనోజ్ పాల్గొన్నారు.



నా జీవితం ప్రజాసేవకే అంకితం

బీఆర్ ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్

నవతెలంగాణ - బోయినిపల్లి
బోయినిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవి శంకర్, నర్సింగాపూర్, వెంకట్రావు పల్లి, మల్లాపూర్ గ్రామాల్లో రాష్ట్ర ప్రణాళిక సంగం వైస్ చెర్మెన్ బోయినిపల్లి వినోద్ కుమార్, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు, ముదుగంటి సురేందర్‌లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జీవితం ప్రజాసేవకే అంకితం అని, గడిచిన ఐదు సంవత్సరాలలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ప్రజలకు ఏ కష్టాలు రాకుండా పని చేశానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేశారని ప్రతి ఊరిలో ప్రతి ఇంటికి సాయం అందేలా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి అధికామెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నినాదాలు నీళ్లు, నిధులు, నియామకాలు స్వరాష్ట్రంలో నిజం అయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బంధు, భీమాతో రైతుపక్షపాతి అయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేణుగోపాల్, వైస్ ఎంపీపీ నాగయ్య, మండల అధ్యక్షుడు కె.కొండయ్య, మాజీ జెడ్పీటీసీ కె.లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ సుధాకర్,కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ అజ్జు, నాయకులు గుంటి శంకర్, బీమానాథుని రమేష్, సంభ లక్ష్మి రాజాం, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లలో సామాన్యుడు.. కేసీఆర్‌కుఆత్మీయుడు..


రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పెళ్లి పత్రిక అందిస్తున్న అన్నల్దాస్ రాజు కుటుంబం

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ వ్యక్తి సామాన్యుడిగా తన వ్యాపారం చేసుకుంటూ ఉంటాడు కానీ ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావుకు ఆత్మీయుడు. పట్టణంలోని రుచి హోటల్ నడిపిస్తున్న అన్నల్దాస్ రాజు కూతురు వివాహం ఇటీవల ఉండటంతో ఆదివారం ఆయన కుటుంబ సభ్యులతో ఫాం హౌస్‌లో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావును కలిసి పెండ్లి పత్రిక అందజేశారు. గతంలో సిరిసిల్లలోని రాజు హోటల్‌ను ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. ముఖ్యమంత్రికి రాజు ఉద్యమం సమయం నుంచి ఎంతో ఆత్మీయుడుగా ఉన్నాడు. ముఖ్యమంత్రితో అతనికి దగ్గరి సంబంధాలు ఉన్నప్పటికీ ఎప్పుడు ఎవరితో చెప్పుకోవడం కానీ చేయలేదు రాజు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించి వివాహానికి తప్పకుండా వస్తాను అని చెప్పినట్టు తెలిసింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
సోమవారం | 6 నవంబర్ 2023 | www.navatelangana.com

మార్చి 9,10తేదీల్లో టీఎంఎస్‌ఆర్‌యూ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ-కరీంనగర్

తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో మార్చి 9, 10వ తేదీల్లో నిర్వహించనున్నట్టు ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు భట్ తెలిపారు. ఆదివారం కరీంనగర్ టీఎంఎస్ఆర్‌యూ భవన్‌లో తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజు భట్ మాట్లాడుతూ... రాష్ట్ర మహాసభ ఆహ్వాన సంఘం చైర్మన్‌గా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లాకు చెందిన వివిధ రంగాల్లో ప్రముఖులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు, కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు, సీఐటీయూ నాయకలు, వివిధ కార్మిక సంఘాల, సామాజిక సంఘాల



మాట్లాడుతున్న యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజు భట్

నాయకులు ఆహ్వాన సంఘంలో ఉన్నారన్నారు. మందులు, పరికరాలపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేసి మందుల ధరలను తగ్గించాలన్నారు. ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిలిపి వేయాలని, ప్రభుత్వరంగ ఫార్మా, వ్యాక్సిన్ కంపెనీలను పునరు ద్ధరించాలని అన్నారు. మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్‌కు రూ.26వేలు కనీస వేతనంగా నిర్ణయించాలని కోరారు. ఈ డిమాండ్లతో డిసెంబర్ 20న మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ చేస్తున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎంఎస్ ఆర్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యాసాగర్, రాష్ట్ర కార్యదర్శి సదానంద చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహ రెడ్డి, అంజయ్య, ఉపాధ్యక్షులు నరేందర్, సహాయ కార్యదర్శులు రమేష్, సంపత్ రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గీట్ల ముకుందరెడ్డి, ఎడ్ల రమేష్, ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వామన్ రావు, డీవైఎఫ్ఐ నాయకులు తిరుపతి, ఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్, కేవీపీఎస్ నాయకులు సురేష్, జేవీవీ నాయకులు రామరాజు, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ నాయకులు పున్నం రవి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థినికి అరుదైన అవకాశం



బహుళ ప్రయోజనకర బై సైకిల్‌తో విద్యార్థినీ

నవతెలంగాణ - కరీంనగర్

8వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డుల పోటీల్లో సత్తాచాటి అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల పూర్వ విద్యార్థిని వి.శ్రీహిత, ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు జపాన్ రాజధాని టోక్యో వేదికగా ప్రతిష్టా త్మకంగా నిర్వహించే 'సకూర' కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వ శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి ఆహ్వానం అందించింది. వారి ఆహ్వానం మేరకు జపాన్ రాజధాని టోక్యోకు బయలుదేరి వెళ్లినట్టు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. మన దేశం నలుమూలల నుంచి 8వ, 9వ జాతీయ ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ పోటీలలో విజేతలైన 53 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా మన రాష్ట్రం నుంచి 6 గురు విద్యార్థులున్నారు. జపాన్‌కు జిల్లా నుంచి గతంలో ఇదే పాఠశాల నుంచి ఐదేళ్ల కిందట బి.శ్రేయాన్స్ ఎంపిక కాగా ఇప్పుడు శ్రీహిత ఎంపిక పట్ల విద్యార్థినీని, ప్రోత్సహించిన గైడ్ టీచర్‌ను డీఈఓ సీహెచ్‌వీఎస్ జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.


బిఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రశాంత్ గౌడ్

బీఎస్పీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ - హుజురాబాద్

పట్టణంలో బీఎస్పీ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె ప్రశాంత్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి దొడ్డ సమ్మయ్య రాష్ట్ర నార్త్ జోన్ మహిళా కన్వీనర్ ఆకినపల్లి శిరీష, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మేకల రవీందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి మారపల్లి మొగిలయ్య, హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు బండారి సదానంద పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ-కరీంనగర్

అభివృద్ధిని చూసి ఓటేయాలని, పని చేసే ప్రభుత్వాన్ని దీవించాలని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం స్థానిక భగత్ నగర్ రెడ్డి సంక్షేమ సంఘం, ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయగా మంత్రి గంగుల పాల్గొని మాట్లాడారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని, గతంలో మూడు సార్లు తనకు అవకాశమిస్తే కరీంనగర్‌ను ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. ఈసారి అవకాశమిస్తే మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర


మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు తోటరాములు ఆకుల నర్మద నర్సయ్య కోల సంపత్‌రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు అధ్యక్షుడు సంధి అనంత రెడ్డి, జలపతి రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రంగారెడ్డి తదితరులున్నారు.

పోలింగ్ స్టేషన్‌లలో ఏసీపీ పరిశీలన


పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తున్న ఏసీబీ జీవన్ రెడ్డి ఎస్ఐ ఆరోగ్యం

నవతెలంగాణ - సైదాపూర్

మండలంలోని 9 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో హుజు రాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి ఆది వారం పరిశీలించారు. వెన్నం పల్లి, సైదాపూర్, దుద్దనపల్లి, ఆకునూర్, ఘన్పూర్, అమ్మనగుర్తి, బొమ్మకల్1, 2, రాయికల్, పోలింగ్ స్టేషన్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండలంలోని ఎలక్షన్లు ప్రశాంత వాతావరణంలో నిర్వహి ంచేకు అందరు సహకరించాలని సూచించారు. ఆయనవెంట ఎస్సై జన్ను ఆరోగ్యం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

'పూర్తిస్థాయిలో దళిత బంధు అమలు చేయాలి'



విలేకరులతో మాట్లాడుతున్న కొత్తూరి రమేష్

నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్

దళితబంధు పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఎన్నికల ప్రచారానికి వస్తే ఇండ్లలోకి అడుగుపెట్టనివ్వమని దళితబంధు సమన్వయ కమిటీ చైర్మన్ కొత్తూరి రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దళితుల అభ్యున్నతి కోసం దళిత బందు పథకం ప్రవేశపెట్టినప్పటికి ఇప్పటికి హుజూరాబాద్ నియోజకవర్గంలో రెండు వేల మందికి పైగా దళిత బంధు మొదటి విడత కూడా రాలేదన్నారు. రెండో విడత కూడా 10,000 మందికి రావాల్సి ఉందన్నారు. ఈటల రాజేందర్, పాడి కౌశిక్‌రెడ్డి, ప్రణవ్ బాబు మొదటగా దళితబంధుపై పూర్తి క్లారిటీ ఇచ్చిన తర్వాతే ప్రచారం కొనసాగించాలన్నారు. దళిత బంధు సమన్వయ కమిటీ నాయకులు సొల్లు రమేష్, ముప్పు బిక్షపతి,, గడ్డం దయాకర్,మూల రమేష్, గోగుల రాజయ్య, పబ్బు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వాకింగ్ ట్రాకులు ఏర్పాటు

మేయర్ సునీల్ రావు

నవతెలంగాణ-కరీంనగర్

నగరంలో చాలా చోట్ల వాకర్స్ కోసం ప్రత్యేకమైన వాకింగ్ ట్రాకులు ఏర్పాటు చేశామని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్‌లోని స్థానిక ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 303 ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాకర్స్ సమావేశం నిర్వహించగా మేయర్ యాదగిరి సునీల్‌రావు పాల్గొని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలు వాకర్స్ అసోసియేషన్ల సభ్యులతో సమస్యలపై చర్చించారు. వాకర్స్ పలు సమస్యలను మేయర్ దృష్టికి తీసుకురాగా ప్రతి ఒక్కరు వాకింగ్‌ను అలవాటుగా మార్చుకుంటే


జిల్లా వాకర్స్ సమావేశంలో మేయర్ సునీల్ రావు

వారు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ల బాధ్యులు చెన్నమనేని సుధాకర్‌రావు, బుర్ర జగదీశ్వర్, రవీందర్, గుడపాటి రమణరెడ్డి, అసోసియేషన్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గంగాధరలో సీఎం ఆశీర్వాద సభాస్థలం పరిశీలన

నవతెలంగాణ - గంగాధర:గంగాధర మండలంలో ఈ నెల 17న నిర్వహించే సీఎం ఆశీర్వాద సభ కోసం స్థలాన్ని ఆదివారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఆ పార్టీ నాయకులు చేశారు. చొప్పదండి నియ్జెజక వర్గంలోని ఆరు మండలాలకు ప్రధాన కూడలిగా ఉన్న గంగాధరలో సీఎం సభ ఏర్పాటు చేయడం వల్ల సక్సెస్ అవుతుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ అంశాన్ని దష్టిలో



పెట్టుకుని సీఎం ఆశీర్వాద సభను ఖరారు చేశారు.

చొప్పదండి కాంగ్రెస్ టికెట్టు మార్చాలి

సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ


మాట్లాడుతున్న భానుప్రియా

నవతెలంగాణ - గంగాధర

చొప్పదండి కాంగ్రెస్ టికెట్టు మార్చి మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ డిమాండ్ చేశారు. గంగాధరలో విలేకర్లతో మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలో అత్యధికంగా మాదిగలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించడం లేదన్నారు. 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని, నా అటువంటి సీనియర్లకు న్యాయం జరగడం లేదన్నారు. అత్యధికంగా మహిళలు ఉన్న ఈ నియోజకవర్గంలో మహిళకు టికెట్ కేటాయించకపోవడం బాధాకరం అన్నారు. చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి బీఆర్ఎస్ కోవర్టు అనే నిజం తెలిసినా పార్టీ అధిష్టానం టికెట్టు కేటాయించడం బాధగా ఉందన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్

నవతెలంగాణ - హుజూరాబాద్ టౌన్

బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారపు సంపత్ అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల అరాచకాలు పెరిగిపోయాయని, రాష్టంలో ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలో మరింతగా పెరిగి పోయాయని అన్నారు.

మాజీ మంత్రి ఈటల రాజేందర్ 7 సార్లు ఎమ్మెల్యే గెలిచి ఈ నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలని ఆయన డిమాండ్ చేశారు. పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీగా నియమింపబడి యేడాది గడిచిన ఇప్పటి వరకు చేసింది ఏమి లేదని అన్నారు. ఆయనవెంట మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షుడు చల్లూరి రాహుల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడీ రవితేజ, మండల అధ్యక్షుడు వేణు గోపాల్ పాల్గొన్నారు.

మేయర్ సునీల్‌రావు ప్రచారం

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్‌లోని 6వ డివిజన్ హౌజింగ్ బోర్డు కాలనీలో మేయర్ యాదగిరి సునీల్ రావు పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక కార్పోరేటర్ ఆకుల పద్మ ప్రకాష్‌తో కలిసి మార్నింగ్ వాకర్స్, మహిళలను కలిసి ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ బోర్డు వాకర్స్, మహిళలు పాల్గొన్నారు.

జోరుగా రాజకీయ వలసలు..

- మండల, గ్రామ స్థాయి నాయకులపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫోకస్
- కుల సంఘాల నాయకులతో రహస్య సమావేశాలు
- నేతల కదలికలపై కన్ను..



నవతెలంగాణ- జగిత్యాల

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమీపిస్తుండడంతో రాజకీయ నేతలు తమ వలసలను పెంచుకోవడంతో పాటు ప్రత్యర్థిని బలహీన పరచడానికి ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. ఇతర పార్టీల్లో అసంతృప్తితో ఉన్న నేతలను తమ వైపు తిప్పుకునేందుకు ఆయా నియోజక వర్గాల ప్రధాన పార్టీ అభ్యర్థులు విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఉన్న నాయకులకు మేమున్నాం అంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు వలసలను ప్రోత్సహిస్తున్నారు.

వాళ్లే టార్గెట్..

జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటికి తోడు కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం పరిధిలో మల్యాల, కొడిమ్యాల, సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలో కథలాపూర్, మేడిపల్లి మండలాలు ఉన్నాయి. అయితే అధికార బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నప్పటికీ ఆ పార్టీలో సరైన గుర్తింపు తమకు దక్కలేదనే భావనలో ఉన్న లీడర్లే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతూ వస్తుంది. అంతేకాకుండా చోటా మోటా లీడర్ల డిమాండ్ల పట్ల అభయహస్తమిచ్చి మరి పార్టీలో జాయిన్ చేసుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, నేతలను ఆకర్షించే పనిని బీఆర్ఎస్ ముమ్మరం చేసింది.

నేతల కదలికలపై కన్ను..

నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో తమ పార్టీ నేతలు ఎవరిని కలు స్తున్నారు..? ఎటు వెళుతున్నారన్న దానిపై ఆయా పార్టీల నియోజకవర్గ నేతలు ఓ కన్నేశారు. పార్టీ కార్యాలయానికి రాకుండా ఉండడం, నియోజకవర్గ నేతకు టచ్‌లో ఉండకపోవడం, ప్రజలతో కనిపించకపోవడం వం టివి చోటుచేసుకుంటే ఏమిటన్న దానిపై ఆరా తీస్తున్నారు. పార్టీ మారే ఆలోచనలో ఉన్నారా..? ఏదైనా అసంతప్తితో ఉన్నారా అన్న దానిపై అను చరులు ద్వారా తెలుసుకుంటున్నారు.

పోటా పోటీ జాయినింగ్స్..

జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో చేరికలు పోటాపోటీగా సాగుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువకులు కొత్తగా ఓటు హక్కు కోసం ఎన్‌రోల్‌మెంట్ చేసుకున్న వారిని ఆకర్శించే పనిలో పడ్డారు. కార్యకర్తలపైనే ఎక్కువగా ఫోకస్ చేస్తున్న ఆయా పార్టీలు రానున్న రోజుల్లో సెకండ్ క్యాడర్ లీడర్లను కూడా జాయిన్ చేసుకునేందుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికై పూర్తయింది. తాయిలాల ఆశ చూపి తమ గ్రూపులోకి లాక్కోవడానికి ప్రధాన రాజకీయపక్షాల అభ్యర్థులు వల వేస్తున్నారు. వారిని మచ్చిక చేసుకునేందుకు ప్రధాన పార్టీల నాయకులు రహస్య సమావేశాలు, విందులు ఏర్పాటు చేసి పక్క పార్టీల కార్యకర్తలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. మండల స్థాయిలోని కొద్దిమంది ముఖ్యనేతలు, కుల సంఘాల నాయకులతో రహస్య సమావేశాలు నిర్వహిస్తూ వారి సపోర్ట్‌ను కోరుతున్నట్లుగా తెలుస్తోంది.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- మల్యాల

మండల కేంద్రంలో బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకెరవిశంకర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిట్టపెల్లి సుదర్శన్, పట్టణ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజేశ్వరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు యాగండ్ల సుమన్‌గౌడ్, మహేష్ అభి, మల్యాల గణేష్ నరేష్ పాల్గొన్నారు.

ధర్మపురి ట్రాక్టర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడి ఎన్నిక

నవతెలంగాణ-ధర్మపురి



ధర్మపురి పట్టణంలో ట్రాక్టర్స్ యూనియన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. గతంలో నాలుగు సార్లు లశెట్టి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఈసారి పోటీ ఏర్పడడంతో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 175 ఓట్లు కాగా లశెట్టి మహేష్ 75 ఓట్లు మెజారిటీతో గెలుపొందారు. నూతన అధ్యక్షుడిని పలువురు సన్మానించారు.

బిఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ధర్మపురి

ధర్మపురి నియోజకవర్గ మండల కేంద్రంలోని తోట్లవాడకు చెందిన సుమారు 50 మంది యువకులు ఆదివారం మంత్రి కొప్పుల ఈశ్వర్, సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి కొప్పుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరిలో నరెడ్ల విక్రం, నరెడ్ల సాయి, మాడూరిమధు, రెంటం నితిన్, కటకం నితిన్, జీవన్, బండారి, చిన్న, ఎండి. రిజ్వాన్, పవన్, తదితరులు ఉన్నారు.



స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు చేసిందేమీ లేదు

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు

నవతెలంగాణ-మల్లాపూర్

15 ఏండ్ల నుంచి స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రజలకు చేసింది ఏమీ లేదని కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కేఎమ్ఆర్ గార్డెన్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కనక సోమేశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండల అధ్యక్షుడు కొప్పెల రవీందర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను వివరించారు. పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ జలపతి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్లూర శ్రీనివాస్, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

జగిత్యాల పెయింట్స్ షాప్ ఓనర్స్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పెయింట్స్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తీగల సూర్యప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రంజిత్ కుమారులు ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తీగల సూర్యప్రసాద్, ఉపాధ్యక్షులుగా భోగ చిన్న గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర రంజిత్ కుమార్, జాయింట్ సెక్రటరీగా బూసి రాజేందర్, కోశాధికారిగా గోనెల మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏగోలపు సంతోష్‌లు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా ఎలుగంటి శ్రీనివాస్, ఏగోలపు శ్రీనివాస్, వోడ్డెపెల్లి సాయి చంద్‌లను ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహదారులుగా గుడి కందుల శ్రీనివాస్, సాంబారి శ్రీనివాస్, వూరేడి భాస్కర్‌లను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఛాంబర్ ఆఫ్ కామర్స్ జగిత్యాల అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ సన్మానించారు.

ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ చల్లసునీల్ కాంగ్రెస్‌లో చేరగా వారికి కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారంటీపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఒకపక్క ఎలక్షన్ బిజీ.. మరోవైపు వైద్య వృత్తి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



ఎక్స్‌రే పరిశీలిస్తున్న సంజయ్

కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో బీజీబీజీగా ఉంటున్నారు. రాజకీయాల్లోకి రాకముందు ఆయన డాక్టర్ వృత్తిలో ఉంటూ వైద్య సేవలందించారు. ఆదివారం ప్రచారానికి వెళ్తున్న ఆయనను ఓ పేషెంట్ కలిశాడు. ఎంత ఎన్నికల బీజీ ఉన్నా ఓపికతో పేషెంట్లను పరీక్షించి, ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



యువకుడికి కండువా కప్పుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-బుగ్గారం

బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామం నుంచి బిజెపి పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కొప్పుల ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదె తిరుపతి, బెర వినోద్, మంత్రి సురేష్, చొప్పరి నరేష్, ప్రదీప్, లక్కం తిరుపతి, కుమార్, మూటపెల్లి మహేందర్, సుంకె రమేష్,తొామిటి శ్రీనివాస్,తిరుపతి పాల్గొన్నారు.

డబ్బు తిమ్మాయపల్లిలో బిఆర్ఎస్ ప్రచారం



కరపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- కొడిమ్యాల

మండలంలోని డబ్బు తిమ్మాయిపల్లి గ్రామంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ పరిశీలకుడిని కలిసిన కలెక్టర్ యాస్మిన్ భాషా

నవతెలంగాణ-జగిత్యాల



పూలమొక్క అందజేస్తున్న కలెక్టర్

ఎన్నికల వ్యయ పరిశీలకులు ఐఆర్ఎఎస్ అధికారి షీల్ ఆశిష్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, ఆర్డీఓ నరసింహ మూర్తిలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి ప్రచారం



మాట్లాడుతున్న చెన్నమనేని శ్రీనివాసరావు

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి, సీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెన్నమనేని శ్రీనివాసరావు ప్రచారం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాలుగా గల్ఫ్ కార్మికులు, చక్కెర ఫ్యాక్టరీ రైతుల పక్షాన పోరాటం చేస్తున్నామని చెప్పారు. తన ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపిస్తే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ 6
పెద్దపల్లి
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను మ్యానిఫెస్టోలో పెట్టాలి

▸ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు

నవతెలంగాణ-గోదావరిఖని:
కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను మ్యానిఫెస్టోలో పెట్టాలని రాజకీయ పార్టీలను నిలదీయాలని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని సీఐటీయూ కార్యాలయంలో సంఘం రాష్ట్ర విస్తత స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను వారి యొక్క మ్యానిఫెస్టోలో ప్రకటించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సీఐటీయూ తరుపున డిమాండ్ చేశారు. మ్యానిఫెస్టోలో ప్రకటించకుండా అభ్యర్థి ఓట్లు అడగడానికి వస్తే కార్మికులు నిలదీయాల పిలుపుని చ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న బి.మధు

లాభాల వాటా అనేది ఇది కాంట్రాక్టు కార్మికులకు వేసే బిక్ష కాదని, వారియొక్క హక్కు అన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సారయ్య, నాయకులు, అంబాల ఓదెలు, సీహెచ్.ఉపేందర్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

రామగుండం ఎమ్మెల్యే బరిలో

శీలం శ్రీనివాస్

నవతెలంగాణ-గోదావరిఖని:


బీఫారం అందుకుంటున్న శీలం శ్రీనివాస్

అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గోదావరిఖనికి చెందిన ముదిరాజ్ యువకుడు శీలం శ్రీని వాస్ ఎన్నికల బరిలో నిలబడ్డాడు. ఆదివారం హైదరా బాద్‌లో జరిగిన భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షు డు సంజయ్ అగర్వాల్ శీలం శ్రీనివాస్‌కు బీఫామ్ అందజేశారు.

కమాన్‌పూర్ ఎంపీపీ చేసిన ఆరోపణలకు

కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు


మాట్లాడుతున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
కమాన్‌పూర్ ఎంపీపీ చేసిన ఆరోపణలకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమాన్‌పూర్ ఎంపీపీ రాచకొండ లక్ష్మీ రవిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నాయకులు శ్రీనుబాబు వారిని ప్రలోభాలకు గురి చేశారని, మధ్యవర్తి ప్రసాద్ రెడ్డి ద్వారా సంప్రదింపులు చేశారని, సంప్రదింపులలో కాంగ్రెస్ పార్టీకి పని చేయాలని పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వజూపారని ఆయన చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.ప్రసాద్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని అన్నారు. పుట్ట మధుకర్ ఎన్ని గారడీ విద్యలు ప్రదర్శించిన కమాన్‌పూర్ ప్రజలు నమ్మరన్నారు.సమావేశంలో సర్పంచ్‌లు తొగరి అన్నపూర్ణ అశోక్, కటకం రవీం దర్, పేరపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బొంగోని సదయ్య, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగాపల్లి ఎర్రయ్యలు పాల్గొన్నారు.

దాసరికి మద్దతుగా ప్రచారం

నవతెలంగాణ- సుల్తానాబాద్ రూరల్
పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి గెలుపులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు కాసర్ల అనంతరెడ్డి ఓటర్లకు సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో దాసరి మనోహర్ రెడ్డికి మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించారు.


ప్రచారం నిర్వహిస్తున్న కాసర్ల అనంతరెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన యూట్యూబ్ స్టార్

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో 8వ కాలనీ యూట్యూబ్ స్టార్ మూస్కుల సతీష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ నేను రాజ్‌ఠాకూర్ అభిమానిని ఆయన గెలుపు కోసం పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్‌లు ఉన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్ సింగ్

24 గంటల తాగునీటి సౌకర్యం కల్పిస్తా

మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:
తనకు మరోసారి అవకాశం కల్పించి గెలిపిస్తే రామగుండం నియోజకవర్గంలో 24 గంటల తాగునీటి సౌకర్యం కల్పిస్తానని మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. 39వ డివిజన్‌లో సత్యనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఖాజిపల్లి గ్రామంలో అభివృద్ధికి నిధులు కేటాయించడంలో విఫలమయ్యారని అన్నారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి తనతోనే సాధ్యమని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సుమారు రెండు కోట్ల సీఎస్ఆర్ నిధులతో డివిజన్‌లో పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయగా, ప్రస్తుతం స్థానిక పాలకుల నిర్లక్ష్యంతో నిధులను ఇతర ప్రాంతాలకు మళ్లించారని అన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న సోమారపు సత్యనారాయణ

శాంతినగర్, ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారం నుంచి వస్తున్న వృధా నీటిని శాంతినగర్ వైపు రాకుండా ఉండేందుకు కరకట్ట నిర్మాణానికి అవసరమైన నిధులను ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం ద్వారా నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆహార భద్రత కార్డులు అందజేత

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్‌లో రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు ఆహార భద్రత కార్డులను కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో పార్టీ సమన్వయ కమిటీ మెంబర్లు సిరిపురం మాణిక్యం, పొన్నం రామ్మూర్తి గౌడ్, శ్రీనివాస్, నూనె ఓదెలు, అమరశెట్టి సతీష్, బుక్క ప్రతాప్, దుబ్బ శ్రీకాంత్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్

నవతెలంగాణ-గోదావరిఖని:
బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ బాలసాని స్వప్న తిరుపతి గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం 49వ డివిజన్ కార్పొరేటర్ సనా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


కండువా కప్పి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చేర్చండి

▸ మక్కాన్‌సింగ్‌కు సీఐటీయూ నాయకుల వినతి

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:
సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో చేర్చాలని సీఐటీయూ నాయకులు దూలం శ్రీను, మధు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 22ను ఆదేవిధంగా కోల్ ఇండియా వేతనాలు సమానపనికి సమానవేతనం అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టాలని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సీఐటీయూ రాష్ట్ర కమిటీ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు దూలం శ్రీను, మధు,


వినతి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

ఉల్లిమొగిలి, ఐలవేణి భూమయ్య చల్లూరి లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాల బాటలో

ముందుకు సాగడమే నిజమైన నివాళి



నవతెలంగాణ-గోదావరిఖని:
ప్రజా ఉద్యమాల్లో నేలకొరిగిన అమరవీరుల ఆశయాల బాటలో ముందుకు సాగడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళని సీపీఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, ఐఎఫ్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖనిలోని యు.రాములు స్మారక స్థూపం వద్ద జరిగిన అమరవీరుల వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం, కార్మిక వర్గ హక్కుల కోసం, పోరాటాలు నిర్వహిస్తున్న క్రమంలో నేలకొరిగిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని వారు కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేసిన పార్టీలను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింత కుంట విజయర మణారావు ఆధ్వర్యంలో హైదరబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ, వివిధ సంఘాల అధ్యక్షులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందవేని సునీత రాజేందర్ యాదవ్,తమ్మడవేని ఓదెలు యాదవ్, దారవేని నర్సింహయాదవ్, ఎలగందుల శంకరయ్య, ఆడెపు వెంకటేశం, మేకల మల్లేశం యాదవ్, పెరక రిషిత రాజేందర్, తోట శ్రీనివాస్, కుంట రేవతి లింగమూర్తి, అడువాల తిరుపతి, కొట్టే రాజన్న, కొండపత్రి మధు,కొలిపాక శ్రీనాథ్‌లకు టీపీసీసీ అధ్యక్షుడురేవంత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.


కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో రేవంత్‌రెడ్డి, విజయరమణారావు

పెద్దపల్లిలో దాసరి ఉష గెలుపు ఖాయం

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి నియోజకవర్గంలో బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష గెలుపు ఖాయమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.ఆదివారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బీఎస్పీ ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి మహిళా ఎమ్మెల్యేగా దాసరి ఉషను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ ,కేటీఆర్,హరీష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్లు సంపాదించారని ఆరోపించారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు బీఎస్పీ పార్టీలో


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

చేరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జడ్పీటీసీ, బండారి రామ్మూర్తి, కౌన్సిలర్లు బొంకూరి భాగ్యలక్ష్మీ, సురేందర్‌లు పాల్గొన్నారు.

నూతన కమిటీఎన్నిక

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామం మున్నూరు కాపు సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు గంకిడి శ్రీనివాస్, చంద శంకర్‌ల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా పెర్క పోశాలు, ప్రధాన కార్యదర్శిగా మెక్కొండ రవి, ఉపాధ్యక్షులుగా గుమ్మడి రాజేంద్రప్రసాద్, కందులు అంజయ్య, సంయుక్త కార్యదర్శిగా పెర్క సతీష్, కోశాధికారిగా గుంటిపల్లి మహేందర్‌లు ఎన్నికయ్యారు.


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

ఖర్చుల లెక్క పక్కా..

- అభ్యర్థుల ప్రచార సరళి, వ్యయంపై ఈసీ కన్ను
- నామినేషన్లు వేసిన నాటి నుంచే షురూ..
- రంగంలోకి దిగిన ఎన్నికల వ్యయ పరిశీలకులు
- ఎలక్షన్లు ముగిసేవరకు ప్రతీ లెక్కా సమర్పించాల్సిందే
- హద్దులు దాటకుండా మార్గదర్శకాలు జారీ



నవతెలంగాణ, కోల్‌సిటీ:
ఐదేండ్లకోసారి వచ్చే ప్రజాస్వామ్య పండుగ అంటే దావత్‌లు, డబ్బుల పంపిణీ, జల్సాలు, విలాసాలు, బహుమతులు ఇతర ప్రలోభాలు అనేలాగా ఓటర్లు, నాయకులు ఫిక్స్ అయ్యారు. ఎన్నికల్లో గెలిచేందుకు ఎంతైనా ఖర్చు చేసేందుకు పార్టీలు, వాటి ప్రతినిధులు సిద్ధమవుతున్న తరుణంలో నాయకులు హద్దులు దాటకుండా, అతిగా ఖర్చు చేసి ప్రజలను మభ్య పెట్టి అడ్డదారిలో గెలవకుండా ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలు జారీ చేసింది. ఎన్నికల్లో ఖర్చు చేసే ప్రతీ రూపాయికి అభ్యర్థులు లెక్కలు సమర్పించాలని నిబంధనలు విధించింది. లేనిపక్షంలో వారి అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడంతో పాటు మరే ఇతర ఎన్నికల్లో పోటీ చేయకుండా కఠిన ఆంక్షలు పెట్టింది. రాజకీయ పార్టీలు వారి అభ్యర్థులకు టికెట్లు ఖరారు చేయడంతో వారు ప్రచారాన్ని ప్రారంభించారు. శుక్రవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన రోజు నుంచి ఎలక్షన్ కమిషన్ అభ్యర్థుల ఖర్చులను లెక్కిస్తోంది. దీనికోసం నియోజకవర్గాల వారీగా పరిశీలన కేంద్రాలను ఏర్పాటు చేసింది. జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణలో ఈ కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఖర్చులు రూ. 40 లక్షలు దాటొద్దు..
అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థి గరిష్టంగా రూ. 40 లక్షల వరకు ఖర్చు చేసేలా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పరిమితి విధించింది. దీనికి ఒక్క రూపాయి అదనంగా ఖర్చు చేసినా, పరిమిత ఖర్చుకు సంబంధించిన ఆధారాలను ఈసీకి చూపించకపోయినా అభ్యర్థి తగిన మూల్యం చెల్లించుకోవల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో రూ. 28 లక్షలుగా ఉన్న ఈ వ్యయాన్ని ఈ సారి రూ. 40 లక్షలకు పెంచారు.

నామినేషన్లతో లెక్క షురూ..
అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుంచి వారి ప్రచార, ఇతర ఖర్చులు లెక్కించేలా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఖర్చుల కోసం ప్రతీ అభ్యర్థి ఓ జాతీయ బ్యాంకులో నూతనంగా ఖాతా తెరిచి, ఎన్నికల ప్రతీ లావాదేవీని దాని నుంచే నిర్వహించాలి. ఎన్నికల వ్యయ పరిశీలకు ప్రతీ ఖర్చును నమోదు చేస్తూ ఉంటారు. నామినేషన్లు దాఖలు చేయడానికి ముందు అభ్యర్థులు చేసే ఖర్చులన్నీ సంబంధిత పార్టీల ఖాతాల్లోకి వెళ్తాయి. స్థానికంగా ఉన్న ధరలకును గుణంగా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీలతో సమావేశమై ప్రచారంలో వినియోగించే వస్తువులు, భోజనాలు, వాహనాలకు ధరలు నిర్ణయిస్తారు.

షాడో రిజిస్టర్‌లో నమోదు..
అభ్యర్థులు ప్రచారానికి సంబంధించి అనుమతులను ముందస్తుగానే తీసుకోవాలి. సమావేశాలు, టెంట్లు, కుర్చీలు, భోజనాలు, ర్యాలీలు, మైక్‌సెట్లు, వాహనాలకు సంబంధించిన అన్ని వివరాలను అధికారులు వీడియో రికార్డింగ్ చేసి ఆ వివరాలను షాడో రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఆ ఏరియాకు అనుగుణంగా వాటి ధరను నిర్ణయించి అభ్యర్థి ఖర్చు కింద లెక్కగడుతారు. నామినేషన్లకు ముందు, నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు అభ్యర్థులు మూడు విడతల్లో వారి ఖర్చులను అధికారులతో ఆడిట్ చేయించుకోవాల్సి ఉంటుంది.

లెక్కలు చూపకుంటే అనర్హత వేటు..
ఎన్నికల ఫలితాలు వెల్లడైన 30 రోజుల్లో అభ్యర్థులు వారికి సంబంధించిన అన్ని ఖర్చులను ఆధారాలతో సహా ఎన్నికల ఖర్చులను అధికారులకు సమర్పించాలి. లేని పక్షంలో వారి అభ్యర్థిత్వం రద్దవడంతో పాటు రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కోల్పోతారు.

ప్రతీ లావాదేవీ క్షుణ్ణంగా పరిశీలిస్తాం

రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ

నామినేషన్లు వేసింది మొదలు ప్రచారానికి అభ్యర్థి చేసే ప్రతీ ఖర్చు ను, క్షుణ్ణంగా తనిఖీ చేసేలా అధికారులను నియ మించాం. వారు ప్రచారానికి వినియో గించిన సాధనాల న్నింటి వివరాలు షాడో రిజిస్టర్‌లో నమోదు అవుతాయి. అభ్యర్థులు తప్పకుండా ఖర్చులకు సంబంధించిన ఆధారాలు చూపించాలి. లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.



రామగుండం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరుణ శ్రీ

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-మంథని
మంథని ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో మంథని మండలం నాగారం గ్రామనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బూడిద లింగయ్య,ఆతని మిత్ర బృందం ధర్మారం గ్రామానికి చెందిన సర్వేశ్, సీతంపల్లె సర్పంచ్ పులిపాక నగేష్, వైఎస్సార్ సీపీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ మామిడి వినోద్‌లతో ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్లతిరుపతి యాదవ్,ముత్తారం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మంథని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిదశంకర్‌లు పాల్గొన్నారు.



పార్టీలో ఆహ్వానిస్తున్న శ్రీధర్‌బాబు

బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేరికలు

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామ అనుబంధ గ్రామమైన హన్మాండ్ల పల్లి చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీలో చేరారు. ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చొప్పరి అంజన్న ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షుడు చొప్పరి రాజు, ఉపాధ్యక్షుడు యాదగిరి నాగరాజు,ప్రధాన కార్యదర్శి మస్కంటి అరవింద్,కోశాధికారి గరిగంటి సాయి రాహుల్, గరిగంటి అర్జున్, హర్ష వర్ధన్, గణేష్, శివలు పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గరిగంటి లక్ష్మీరాజం,వార్డు సభ్యుడు చొప్పరి సదయ్య కార్యకర్తలు తదితరులున్నారు.



పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణ రావు గెలుపు కోసం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అధిక సంఖ్యలో మహిళలు చేరారు. సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామానికి చెందిన చుక్క శ్రీలత, పోశక్క, రజిత, పద్మ, మధురమ్మ, రాజేశ్వరి, అమృత, కోమల పెద్దపల్లి మాజీ శాసనసభ్యుడు బిరుదు రాజమల్లు, చింతకుంట పావని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన మహిళలు

సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-సుల్తానాబాద్ రూరల్
పేదలకుసంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సతీమణి చింతకుంట పావని అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం కల్వల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి విజయ రమణారావుకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి విజయ రమణారావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, మండల కాంగ్రెస్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు పన్నాల రాములు తదితరులు పాలొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న పావని

బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-మంథని
మంథని,ముత్తారం, రామగిరి, మలహర్రావు, కన్నాల, గుంజపడుగు, గ్రామా లకు చెందిన పలువు రు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మంథని:
ఏఐసీసీ కార్యదర్శి, మ్యానిఫెస్టో చైర్మన్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, ఆయన సోదరుడు శీను బాబుకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్,ఎంపీపీ కొండ శంకర్ పేర్కొన్నారు. ఆదివారం మంథని పట్టణంలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కమాన్ ఎంపీపీ రాచకొండ లక్ష్మీ-రవి ఆరోపిస్తున్నట్లుగా ప్రసాద్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని,వారిని ప్రలోభ పెట్టారనడం తప్పుడు ఆరోపణ అని మండిపడ్డారు.ప్రసాద్ రెడ్డి అనే వ్యక్తి గతంలో పుట్ట మధు సన్నిహితుడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నరసింహరావు, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి, సిరిపురం ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి రాజయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆజీమ్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు జాగిరి సదానందం,మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎన్నికల మ్యానిఫెస్టోలో హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

నవ తెలంగాణ- పెద్దపల్లి
ఎన్నికల మ్యానిఫెస్టోలో హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని అన్ని పార్టీలు హామీ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఇరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. ఆదివారం హమాలీ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇన్సూరెన్స్, ప్రభుత్వమే చేయాలని, 55 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించ డంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక సంవత్స రాలుగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆందో ళనలు, పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం దాటవేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో హమాలీ యూనియన్ జిల్లా నాయ కులు గాదం గంగయ్య, సత్తయ్య, అంజయ్య, రాజవెల్లి, మల్లయ్య, నంబయ్య, శంకరయ్య, తిరుపతి, రాజయ్య, శ్రీనివాస్, నర్సయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండల బీఆ ర్ఎస్ కార్యకర్తలు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ధారబోయిన నరసింహ యాదవ్, బాలరాజుపల్లి ఉప సర్పంచ్ అడువాల తిరుపతి, మాజీ ఎంపీటీసీ బండారి రాజయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో హైదరబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



జాతీయ స్థాయి క్రీడలకు 5 గురు విద్యార్థులు



నవతెలంగాణ ఓదెల:
తెలంగాణా రాష్ట్ర గ్రామీణ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విజయదుంధుభి మోగించారు. అంతేకాక గోవాలో జరగబోయే జాతీయ స్థాయి క్రీడలకు ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించా రు.వారిలో ముద్దమళ్ళ అజయ్, కల్యాణి,బాలరాజు, ఎస్ మణిచరణ్ తేజ,గుంటి కావ్య అర్హత సాధించారు. రాష్ట్ర స్థాయిలో ఒకే పాఠశాలకు 5 విభాగాలలో 5 గోల్డ్ మెడల్స్ రావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయులు రమేష్ అన్నారు.

అలరించిన జాతీయస్థాయి కవి సమ్మేళనం



నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

కరీంనగర్‌లోని ఫిలిం భవన్లఓ ఆదివారం జాతీయ స్థాయి కవి సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షుడు గంటా జలంధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైరాగ్యం ప్రభాకర్ సంపాదకత్వంలో వెలువడిన పద్య కథా సౌరభం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ట్యాగ్‌లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి మాట్లాడుతూ ప్రపంచం నిద్రపోతున్నప్పుడు కవి మేల్కొంటాడని, కవి సమాజహితం కోసమే జీవిస్తారని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కవులు 100మంది కవితా పఠనం చేశారు. బాలాజీ గార్మెంట్స్ వారి సౌజన్యంతో కవితా గాండీవి డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ అద్భుతమైన బిల్వమంగళ ప్రదర్శించారు. ప్రముఖ కవి పొట్లూరి హరికృష్ణ కవుల కవితలతో రూపొందించిన కవన కలశం కవితా సంకలనంతో పాటు చౌడూరి నరసింహారావు కవిత్వం నవకవి రత్నాలు, దూత రామ కోటేశ్వర రావు కవిత్వం భావచలమ పుస్తకాలను ఆవిష్కరించారు. కంద సార్వభౌమ డాక్టర్ రాధశ్రీ, తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత గులాబీల మల్లారెడ్డి, డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ, దాస్యం సేనాధిపతి, చౌడూరి నరసింహారావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మరో షాక్

కాంగ్రెస్‌లో చేరిన జమ్మికుంట ఎంపీపీ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వొడితల ప్రణవ్‌బాబు

నవతెలంగాణ - జమ్మికుంట

బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఒంటెద్దు పోకడ వల్లే పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు జమ్మికుంట ఎంపీపీ దొడ్డే మమత అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం సింగాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో సుమారు వందమంది కార్యకర్తలతో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ప్రణవ్‌బాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. పాడి కౌశిక్‌రెడ్డి పొమ్మనలేక పొగబెట్టాడని ఆరోపించారు.

లక్ష్మాజిపల్లి నాయకులు..



నవతెలంగాణ - ఇల్లందకుంట

ఇల్లందకుంట మండలం లక్ష్మాజిపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ బండి మల్లయ్య, సొసైటీ డైరెక్టర్లు కేటిక తిరుపతిరెడ్డి, బద్దిపడిగ రవీందర్ రెడ్డి, మాజీ వార్డుమెంబర్ అంతం మల్లారెడ్డిల అధ్వర్యంలో సుమారు 50 మందికిపైగా యువకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మద్యం పట్టివేత



నవతెలంగాణ - తిమ్మాపూర్

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని నల్లగొండ గ్రామ శివారులో ఆదివారం ఉదయం తనిఖీలు చేపడుతుండగా గ్రామానికి చెందిన మార్క రాములు తన ద్విచక్ర వాహనంపై అక్రమంగా 24 బాటిళ్ల మద్యం రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐ సరిత, సిబ్బంది కొండల్ రెడ్డి, సురేష్, రజిత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ - చొప్పదండి



చొప్పదండి మండలం ఆర్నకొండ పందివాగు సమీపంలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఎస్సై ఉపేంద్ర చారి కథనం ప్రకారం.. జగిత్యాల జిల్లా మల్యాల మండలం మేడంపెల్లి గ్రామానికి చెందిన బసవేణి చిన్న గంగాధర్ (40) మోటార్ బైక్‌పై తన అక్క ఊరైన మండలంలోని ఆర్నకొండకు వచ్చి రాగంపేట వైపు వెళ్తున్నాడు. ట్రాక్టర్ అతి వేగంగా టూ వీలర్ ఢీకొట్టడంతో గంగాధర్‌కు తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పరపు సురేష్

నవతెలంగాణ - కరీంనగర్

భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పరపు సురేష్ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిప్పరపు సురేష్ మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు, సమాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి డిసెంబర్ 4న చలో ఢిల్లీకి తరలి రావాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్దఎత్తున దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నది, కార్పొరేట్ బహుళజాతి కంపెనీల ఒత్తిడికి తలొగ్గి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించడం ప్రభుత్వ రంగ పెట్టుబడిలను ఉపసంహరించుకోవడం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయడం లేదన్నారు. పట్టణాలలో ఉపాధి పని పెట్టాలని చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోవడం లేదు అన్నారు. తెలంగాణలో దళితులకు మూడు ఎకరాల భూమి పంచుతామని ప్రభుత్వం చేతులెత్తేసింది, పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధపడటం లేదు అన్నారు. అంటరానితనం, కుల వివక్షను పాలకులే పెంచి పోషిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి సాగర్, నగర కార్యదర్శి గాజుల కనకరాజు, నాయకుడు నర్సింగ్ బాబు పాల్గొన్నారు.



కరపత్రం విడుదల చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ - కొత్తపల్లి

ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో గులాబీ పార్టీలోకి పెద్దఎత్తున కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేరుతున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం మంత్రి గంగుల నివాసంలో బొమ్మకల్ మల్కాపూర్, మొగ్దుంపూర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ యువకులు బీఆర్ఎస్‌లో భారీ సంఖ్యలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు శ్యాం సుందర్‌రెడ్డి, కాసారపు శ్రీనివాస్‌గౌడ్, అంజిరెడ్డి, గంగాధర, లక్ష్మయ్య, గంగాధర చందు, వోల్లాల మల్లేశం ఉన్నారు.

కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, బీజేపీ చేనేత విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అనుమల్ల చంద్రమౌళి ఆదివారం రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా అనుమల్ల చంద్రమౌళి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీలో పని చేస్తున్న వారికి సరైన గుర్తింపు లేదని అన్నారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్‌రావు, నాయకులు చల్లా హరిశంకర్, భారతం సంతోష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినిరెడ్డి ప్రచారం



నవతెలంగాణ - హుజురాబాద్ : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కసారి కారు గుర్తుకు ఓటేసి తన భర్తను ఎమ్మెల్యేగా గెలిపించండని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి సతీమణి పాడి శాలినిరెడ్డి కోరారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని రెండవ వార్డ్ 15, 16, 17 వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు కల్లపల్లి రమాదేవి, మారపల్లి సుశీల, కేస్‌రడ్డి లావణ్య, మక్కపల్లి కుమారస్వామి, నాయకురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

నేతలు మారినా ఓటర్లు మా వెంటే

బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్



నవతెలంగాణ - హుజురాబాద్ : కొందరు నేతలు ప్రతిపక్ష నాయకుల ప్రలోభాలకు లొంగి పార్టీని మారడం సరికాదని.. నేతలు మారినా ఓటర్లు మా వెంటే ఉంటారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బీఫామ్‌పై పోటీ చేసి కేసీఆర్ బొమ్మతో గెలిచి అన్ని అనుభవించి ఎన్నికల సమయంలో కొందరు చూపెట్టే ప్రలోభాలకు లొంగి పార్టీని విడిచి వెళ్లడం భావ్యం కాదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వర్దినేని రవీందర్రావు, రావుల రాజలింగారెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మొలుగూరి ప్రభాకర్, నాయకులు తులసి లక్ష్మణమూర్తి, ఇజ్జగిరి కుమార్, సంపంగి మైకేల్ పాల్గొన్నారు.

పున్నం చందర్ నాగమల్లకు సన్మానం



నవతెలంగాణ - హుజురాబాద్ : భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ జిల్లా డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ గారి సంపాదకీయంలో కవనకలశంలో వచన కవిత రాసినందుకు గాను హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతు శాస్త్రం ఉపన్యాసకులు పున్నం చందర్ నాగమల్లకు ఆదివారం కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో జాతీయ స్థాయి సన్మానం అందుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా జలంధర్‌రెడ్డి, డాక్టర్ ఆలపాటి, డాక్టర్ రాధాశ్రీ పాల్గొని పున్నం చందర్‌ను శాలువా, కంకణం, మెమొంటోతో సన్మానించారు.

దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా వికలాంగులకు పింఛన్లు

మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ-కరీంనగర్



పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం స్థానిక పద్మనాయక కల్యాణ మండపంలో వికలాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలసి మంత్రి గంగుల కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. సగౌరవంతో బతకాలని వికలాంగులను అక్కున చేర్చుకుని రూ.4016 వికలాంగుల పింఛన్ అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ.6016లు పింఛను అందజేస్తుందని తెలిపారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో 6433 మంది వికలాంగులకు పెన్షన్ రూ.4016ల చొప్పున అందజేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, గ్రంథాలయ చైర్మెన్ పొన్నం అనిల్‌గౌడ్, జక్కం సంపత్, వెన్నం శ్రీనివాస్, లింగమూర్తి, మంచాల రాజేందర్, కైరి అంజయ్య, పాతూరు స్వామి తదితరులున్నారు.

స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి స్వర్ణకార సంఘ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కమిటీ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్, జువ్వాడి కృష్ణారావు హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెట్‌పల్లి స్వర్ణకార సంఘ నూతన అధ్యక్షుడిగా నాంపల్లి సింహాద్రి, ఉపాధ్యక్షుడిగా ఇందూరి గిరిధర్, కార్యదర్శి దురిశెట్టి నటరాజ్, సహాయ కార్యదర్శి



ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే

కోటగిరి సంతోష్, కోశాధికారి నాంపెల్లి సంజీవ కుమార్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘాల అధ్యక్షుడు నాంపల్లి మారుతి, వందల మహేందర్, బెజ్జల భూమేశ్వర్, గన్నారపు కిషన్, శ్రీధర్, స్వర్ణకార కుల బాంధవులు దురిశెట్టి మనోహర్, ఇల్లెందుల శ్రీధర్, తాడూరి శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, కృష్ణమాచారి, సుంకం మహేశ్, తునికి ఆనందు, మల్యాల రాజా శేఖర్, కుల బాంధవులు పాల్గొన్నారు.

ధర్మపురిలో కొప్పుల కుమార్తె ప్రచారం



కరపత్రం అందజేస్తున్న కొప్పుల కుమార్తె నందిని

నవతెలంగాణ-ధర్మపురి

ధర్మపురి పట్టణంలోని 8వ వార్డులో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సంఘీ సత్యమ్మతో కలిసి కొప్పుల ఈశ్వర్ కుమార్తె నందిని ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. తొమ్మిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అనంతుల విజయలక్ష్మి, ఓడ్నాల విజయలక్ష్మి, ఒడ్నాలమల్లేశం, కో-ఆప్షన్ సభ్యుడు షబ్బీర్, సంఘీ శేఖర్, అక్కనపల్లి సురేందర్, రాజపోసవ్వ, తదితరులు ఉన్నారు

బిఆర్ఎస్‌లో చేరిన మహిళలు



పార్టీలో చేరుతున్న మహిళలు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన మహిళలు ఆదివారం కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సర్పంచ్ నేమూరిలత, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, జయరాజ్, నేమూరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా చిలివేరి వెంకటేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పసుల అంజి, ఉపాధ్యక్షుడిగా మకిలి కుమారస్వామి, కార్యదర్శిగా సైదల రాజయ్యలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు బంగారు దీపక్, మాదిగల సంఘం అధ్యక్షుడు శశి కుమార్, ఉమ్మడి మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు దువాస గంగాధర్, లింగం పల్లి గణేష్ పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మేడిపల్లి

భీమారం మండలంలోని మోత్కరావుపేట మారుమూల గ్రామంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వంగ వెంకటేశం ఆధ్వర్యంలో గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లోలపు రాజిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ దొంతి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కంచి శంకర్, మాజీ ఎంపీటీసీ బాలసాని రవిగౌడ్, ఎంపీటీసీ మకిలి దాసు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న నాయకులు

అయ్యప్ప భక్తులకు అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ బస్సు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ఈ సంవత్సరం అయ్యప్ప మాల ధరించి స్వామి దర్శనం కోసం శబరిమల వెళ్ళే భక్తులకు కొత్త సూపర్ లగ్జరీ బస్సులను అద్దె ప్రాతిపదికపై ఇవ్వనున్నట్టు డిపో మేనేజర్ వెంకట నరసప్ప ఆదివారం ఒక ప్రటకనలో తెలిపారు. శబరిమల దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో ఒకవేళ తిరుమల దర్శనం కోరుకున్న వారికి రూ.300 స్పెషల్ దర్శనం టోకెన్లను ఏర్పాటు చేసి వసతి కూడా కల్పిస్తామని తెలిపారు. అంతే కాకుండా, కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదర్శనానికి ప్రత్యేక బస్సులను అద్దె ప్రాతిపదికపై ఎలాంటి ముందస్తు డిపాజిట్ లేకుండా ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. అయ్యప్ప స్వాములు బుక్ చేసుకునే బస్సులో ఒక గురుస్వామికి సీటు ఉచితంతో పాటు ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంట వాళ్లకు, ఒక అటెండర్‌కు సీటు లేకుండా ఉచితం ఇస్తామని తెలిపారు. జగిత్యాల పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

పలు సంఘాలతో బీఆర్ఎస్ అభ్యర్థి సమావేశం

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని మున్నూరుకాపు, యాదవ, సెంట్రింగ్ యూనియన్, ఆటో యూనియన్, పద్మశాలి, బీడీ కాలనీ సంఘం, గోసంగి సంఘం, ఆంధ్ర సెటిలర్ సంఘం, మోచి సంఘ సభ్యులతో బీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ సమావేశం నిర్వహించి మద్దతు కోరారు.

ఎమ్మెల్యే సతీమణి ప్రచారం

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని 23వ వార్డు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి కల్వకుంట్ల సరోజన తనయుడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యానారాయణ ,కౌన్సిలర్స్ వజ్జల బుచ్చిరెడ్డి, చెర్లపల్లి లక్ష్మి, పూజ గిరి లక్ష్మి, గజం లక్ష్మి రవి, జరుపుల భారతి రాయల్ నాయక్, పారిపెల్లి రమేష్ ,సారధి గౌడు వజ్జల శ్రీనివాస్, రాజయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సరోజన

బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన ముదిరాజ్ సంఘ సభ్యులు బిఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటీ బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ -ఎండపల్లి

మండలంలోని గొడిషేలపెట గ్రామంలో బీఆర్ఎస్ గామ శాఖ అధ్యక్షుడు అరికిళ్ళ మహేందర్ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి, వైస్ ఎంపీపీ ముస్కు కవిత, దేవేందర్‌రెడ్డి, ఎండపల్లి మండల బీసీసెల్ అధ్యక్షుడు చింతల తిరుపతి పాల్గొన్నారు.



బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడి రాజీనామా

నవతెలంగాణ -ఎండపల్లి



మండలంలోని రాజారాం పల్లి గ్రానికి చెందిన బీజేపీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు రాజారాంపల్లి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కొన్ని రోజలుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలకు తీవ్రంగా మన స్థాపం చెంది బీజేపీకి రాజీనామా చేసినట్టు చెప్పారు. రాజీనామా పత్రాన్ని ఆమోదించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణరావు కోరారు.

బాల నృత్య కళాకారులకు ప్రోత్సాహక బహుమతులు



నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

నగరంలోని రాంనగర్ ప్రాంతంలో గల వృషబాద్రి నృత్యశాలలో బాల న్యృ కళాకారులను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో "తెలంగాణ సాహితీ" సంస్థ వారి కళలను మెచ్చి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాడుగుల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ననువాల గిరిధర్ రావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పురు షోత్తం సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బిరుదుల ప్రవీణ్, వృషబాద్రి నృత్యశాల ఆర్గనైజర్ సమత పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఎండపల్లి

మండలంలోని అంబారిపేట గ్రామంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండేటి జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100మందికి పైగా కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పలికొండ రాజేష్, దర్శణాల నరేష్ యాదగిరి, వెల్గటూర్ సర్పంచ్ మురళిగౌడ్, పసిగామ సర్పంచ్ బొప్పు తిరుపతి, ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో యువకుల చేరిక

నవతెలంగాణ - గన్నేరువరం

మండలంలోని జంగపెల్లి, హన్మాజిపల్లి, బెజ్జంకి మండలంలోని బేగంపేట, రాంసాగర్, తలారివానిపల్లి, బెజ్జంకి గ్రామాలకుకు చెందిన 500మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, మానకొండూర్ కన్వీనర్ లింగాల మహేందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పద్మశాలీల సమావేశం

నవతెలంగాణ-కోరుట్ల



కోరుట్ల నియోజకవర్గంలో పోటీ చేస్తామని పద్మశాలీలుప పేర్కొనారు. పట్టణంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఆదివారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... ఎన్నికల్లో పద్మశాలీలు పోటీ చేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజులకు అండగా బీఆర్ఎస్

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్

నవతెలంగాణ-గోదావరిఖని:
రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం రామగుండం నియోజకవర్గం ఎన్టీపీసీ లక్ష్మీనరసింహ గార్డెన్‌లో జరిగిన ముదిరాజ్ మహాసభ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ముదిరాజ్ జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. ముదిరాజ్ కులస్తులకు చెరువుల లైసెన్సులు,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. ముదిరాజ్ కుల బాంధవులు అంతా బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలన్నారు.

ముదిరాజుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి: చందర్

ముదిరాజుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ముదిరాజ్ మహాసభ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరినది నిండుకుండలా సీఎం కేసీఆర్ మార్చారని, తద్వారా మత్స్యకారులకు ఉపాధి లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు అశోక్, ఎర్రం స్వామి, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంతెన వెంకటేష్ నియామకం అయ్యారు. స్థానిక మార్కండేయ కాలనీలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మంతెన వెంకటేష్‌కు జిల్లా అధ్యక్షులు, రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్‌ఠాగూర్ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకానికి కృషి చేసిన మక్కాన్ సింగ్‌కు, సహకరించిన శ్రీధర్ బాబుకి, నగర అధ్యక్షుడు బొంతల రాజేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న రాజ్‌ఠాకూర్

గౌడ కులస్తులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
రాష్ట్రంలోని గౌడ కులస్తులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం మార్కండేయ కాలనీ బృందా వన్ గార్డెన్స్‌లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పించడం జరిగిందని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో గౌడ కులస్తులు కోరిన విధంగా 28 గ్రామంలో కల్లమండువాల వద్ద షెడ్ల నిర్మాణానికి రాబోయే కాలంలో ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో రామగుండం ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు, గౌడకుల సంఘం నాయకులు కోట రవి గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి

మేజిక్‌లో హరికి జాదూరత్న అవార్డు

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం ఏపీ మెజిషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 39 వ ఇంద్రజాల మహోత్సవం 'అమరావతి మేజిక్ ఫెస్టివల్'లో నిర్వహించిన వన్ మినిట్ మేజిక్ కాంపిటీషన్స్‌లో గోదావరిఖనికి చెందిన ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరి బహుమతి సాధించారు. కార్యక్రమ నిర్వాహ కులు, హాజరైన అతిథులు హరికి బహుమతితోపాటు సుదీర్ఘకాలంపాటు ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్నందుకుగాను 'జాదూరత్న' అవార్డు నిచ్చి సత్కరించా రు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జీవీఆర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌ఎల్ ప్రసాద్, వంగ శ్రీనివాస్, దయానంద్ గాంధీ, పి.ఎస్ అమరేందర్, సిహెచ్ ఉపేందర్, దామెర శంకర్, కనకం రమణయ్య, చంద్రపాల్ తదితరులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.


అవార్డు అందుకుంటున్న మేజిక్ హరి

సీతంపేట కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం సీతం పేట కాంగ్రెస్ మహిళా కమిటీని మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా బండి శ్రీదేవిని, ఉపాధ్యక్షురాలుగా గంగుల స్వప్నను, ప్రధాన కార్యదర్శులుగా పులిపాక సునీత, కోడిపుంజుల వినోద, కోశాధికారి పులిపాక లక్ష్మీలు ఎన్నికయ్యారు.


ఎన్నికైన నూతన కమిటీని సన్మానిస్తున్న మహిళా అధ్యక్షురాలు

సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ముత్తారం:
మంథనిలో జరుగనున్న సీఎం కేసీఆర్ సభను భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి కోరారు.ఆదివారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యం గా ప్రజలను, మహిళలను బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో ఈ భారీ బహిరంగ సభకు తరలించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రలోభాలకు తలొగ్గేది లేదు: ఎంపీపీ, జడ్పీటీసీ

ప్రలోభాలకు బీఆర్ఎస్ నాయకులు తలొగ్గేది లేదని, మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు కోసం మండల బీఆర్ఎస్ నాయకులు సైనికుల్లా పని చేయాలని ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్ అన్నారు. ముత్తారం మండలంలో పార్టీ మారే నాయకులు లేక పోవడంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మహిళ మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ నెత్తెట్ల మహేందర్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

మార్క్స్-అంబేద్కర్‌లు మన మార్గదర్శకులు పుస్తక ఆవిష్కరణ

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం లాల్ నీల్ మైత్రి వేదిక ఆధ్వర్యంలో మార్క్స్-అంబేద్కర్‌లు మన మార్గదర్శకులు అనే పుస్తక ఆవిష్కరణ జరిగింది. బుద్ధవనం ప్రాజెక్ట్ అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. మాదాసి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా అబ్దుల్ నూర్ బాషా, జి.రాములు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ, లాల్ నీల్ మైత్రి వేదిక రేకా చంద్రశేకర రావు, అరసం రాష్ట్రకార్యదర్శి ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకుడు బి.బిక్షమయ్య పాల్గొన్నారు. వీరితో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి టి.సదానందం, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, శైలజ, మంద రవి, మాదన కుమారస్వామిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెరిగిపోతున్నదని, శ్రమ చేసే వారికి కనీస వేతనాలు అందడం లేదన్నారు. మహిళలపై అనేక అఘాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు. కార్యక్రమంలో బొజ్జ రవి కిరణ్, మహేశ్వరి, సాగర్, సురేష్, ఓదెలు, నాగమని, రమణ, వెంకన్న, కష్ణ, వేల్పుల నారాయణ తదితరులున్నారు.


మాట్లాడుతున్న మల్లెపల్లి లక్ష్మయ్య

కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం

రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతామని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం ఆర్‌ఆర్ గార్డెన్స్‌లో 14వ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు అక్కపెల్లి మధన్ రావు ఆశతో పాటు 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వారికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం ఎన్నికల ఇన్‌ఛార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు, బీఆర్ఎస్ నేత కౌశిక హరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 55 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం ఆగమైందన్నారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజల బతుకులు మారయన్నారు. రామగుండం నియోజకవర్గం ప్రజల బుణం తీర్చుకోవడానికి ఈ ప్రాంతంలో కేసీఆర్ ఆశీస్సులతో మెడికల్ కళాశాల తీసుకువచ్చమన్నారు. పని చేసే ప్రభుత్వానికి,నాయకులకు మద్దతుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు జక్కుల తిరుపతి, సింహచలం రత్నకర్, మోహిద్ సన్నీ, పల్లె శ్రీనివాస్ యాదవ్, ప్రభంజన్ రెడ్డి, రాగం శ్రీనివాస్, రాజమణి, శాంత లక్ష్మి, స్వప్న, రాజబాబు తదితరులున్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, అభివృద్ధి, జరుగుతుందనిబీఆర్ఎస్ నాయకులు కోరారు. ఓడేడు గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఖమ్మంపల్లిలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, హరిపురంలో జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్, మైదబండలో సింగిల్ విండో చైర్మెన్ గుజ్జుల రాజిరెడ్డి మచ్చుపేటలో రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్ర మౌళి, కేశనపల్లి, పారుపల్లిలో మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు భానుకుమార్, సతీష్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో మాజీ వైస్ ఎంపీపీ చేరిక


కండువా కప్పి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్మన్

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ శ్రీమల్ల తిరుమల్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు జడ్పీ చైర్మన్, పుట్ట మధూకర్‌కు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు


కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం సీతంపేట సర్పంచ్ పులిపాక నగేష్ ఆధ్వర్యంలో 200 మంది యువకులు, మహిళలు కాంగ్రెస్ చేరారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.